క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు



గోపాల్‌పేట: సంక్రాంతి పండుగ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఏదుట్లలో గ్రామస్తులు కోట మైసమ్మకు బోనమెత్తారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. గోపాల్‌పేట మండల కేంద్రంలో కోదండరామ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులకు ప్రయోజనం



వీపనగండ్ల: మండలంలోని సంగినేనిపల్లి సమీపంలోని గుట్టల్లో వెలసిన లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో మంగళవారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు గతంలో రూ.నాలుగు కోట్లు మంజూరు చేయించానని, రోడ్డు నిర్మాణం పూర్తవ్వడంతో భక్తులకు మేలు జరిగిందన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలం వీరాయపల్లిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో మంగళవారం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాలు పూలమాలలతో సన్మానించారు.

కొండన్నకు ఘన నివాళి



ఆత్మకూర్: సీపీఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న ఆకస్మిక మృతి చెందడంతో స్థానిక గాంధీచౌక్‌లో సీపీఐ నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా కొండన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాబర్ట్, సీఎ న్శెట్టి, మోష, లక్ష్మీనారాయణశెట్టి, లింగన్న, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



అమరచింత: మండలంలోని సింగంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ మాట్లాడుతూ తెలిగింటి సంప్రదాయాలు కాపాడుకునేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

నేడు నవోదయ మాదిరి పరీక్ష

ఆత్మకూర్: నవోదయ విద్యాలయలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న పరీక్ష జరగనుందని.. ఇందుకు సన్నద్ధమైన విద్యార్థులకు గురువారం ఉచిత మాదిరి పరీక్ష నిర్వహిస్తున్నట్లు లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మీర్జా అన్వర్‌బేగ్, మీర్జా అక్తర్ బేగ్ తెలిపారు. పట్టణంలోని కోచింగ్ సెంటర్‌లో ఉదయం 11 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని.. సెల్‌నంబర్లు 94415 91776, 80198 29211 నంబర్లకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

అలంపూర్: అలంపూర్ పట్టణంలోని ఆలయాల సముదాయంలో వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. దాత కొండేటి హనుమంతరావు సహకారంతో ఆలయ సముదాయం దగ్గర దాదాపు 50 మందికి దుప్పట్లు అందజేశారు.



జంగమాయపల్లిలో వేంకటేశ్వరుడి ఉత్సవ విగ్రహ ఊరేగింపు



ఖిల్లాఘనపురం బెస్తగేరిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

సిరుల సంక్రాంతి సంబురం

సాక్షి, నెట్‌వర్క్: మకర సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు ఇంటి వాకిట్లలో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఎద్దులబండ్లు, ట్రాక్టర్లతో ఊరేగింపు చేసి సంబురాలు చేసుకున్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించే విజేతలకు బహుమతులు అందించారు. చిన్నారులు పతంగులు ఎగురవేసి ఆనందంగా గడిపారు. పాన్‌గల్ మండలంలోని బుల్లిగుట్టపై వెలసిప వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. పెద్దమందడి మండలంలోని బలిజపల్లి, జంగమాయపల్లి జంట గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి వారి ఊరేగింపు నిర్వహించి, స్వామి వారిని కొమ్ములగట్టు ఆలయానికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



అప్పారెడ్డిపల్లిలో ఎద్దులబండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు



వనపర్తి టీచర్స్ కాలనీలో..



వనపర్తిలో..



బుసిరెడ్డిపల్లి ఆలయంలో భక్తుల రద్దీ

పరమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

కొత్తకోట రూరల్: మండలంలోని అప్పరాల శివారులో గల సుందరగిరి గుట్టపై వెలిసిన పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ప్రతి ఏడాది పుష్య మాసంలో పౌర్ణమికి దగ్గరగా ఉండే సోమవారం స్వామివారి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆదివారం రాత్రి స్వామివారి ఉత్సవ విగ్రహాలను సుందరగిరి గుట్టపైకి పల్లకీ సేవలతో తీసుకొస్తారు. ఉదయం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు, మహానైవేద్యం సమర్పించారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించడంతో పాటు రాత్రి 9గంటలకు స్వామి వారికి నందికోళ్ల సేవలో చేయగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నందికోళ్ల సేవ అనంతరం తెల్లవారుజామున భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు

ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

మండలంలోని అప్పరాల సమీపంలో గల సుందరగిరి పరమేశ్వరి ఆలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వస్తున్న ఎమ్మెల్యే సతీమణికి ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, పి.కృష్ణారెడ్డి, బోయేజ్, చర్లపల్లి శేఖర్‌రెడ్డి, మాసన్న, శివరాములు తదితరులు ఉన్నారు.

గర్భిణికి ప్లాస్మాదానం

గోపాల్‌పేట: ఎవరికైనా ఆపద వచ్చినా యువశక్తి ఫౌండేషన్ అండగా నిలుస్తుందని జిల్లా చైర్మన్ సాయితేజ తెలిపారు. ఏదుట్ల గ్రామానికి చెందిన గర్భిణి ఇందిర ను కాన్పు కోసం మంగళవారం వనపర్తి ఎంసీహెచ్ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. రక్తం తక్కువగా ఉందని వెంటనే ప్లాస్మా ఎక్కించాలని వైద్యులు చెప్పగా కుటుంబ సభ్యులు వారికి తెలిసిన వారిని అడిగారు. కానీ సమయానికి రక్తం దొరకలేదు. యువశక్తి ఫౌండేషన్ వారి దృష్టికి విషయం రావడంతో.. వెంటనే స్పందించిన వారు ఫౌండేషన్ సభ్యులతో ప్లాస్మాదానం చేయించారు. గర్భిణిని రక్తం ఎక్కించడంతో కాన్పు సవ్యంగా జరిగి పాప పుట్టిందని ఆయన తెలిపారు.

ఆలయానికి సెంట్రల్ లాక్స్ అందజేత



పాన్‌గల్: మండలంలోని మల్లాయిపల్లి గ్రామంలోని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి భద్రత నిమిత్తం 5 సెంట్రల్ తాళాలను దేవాలయం నిర్వాహకులు, గ్రామ పెద్దలకు బుధవారం అందజేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆలయంలో దొంగతనాల నివారణకు సెంట్రల్ తాళాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో అందరూ ఐకమత్యంతో పనిచేస్తూ సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

కోడేరు: మండల కేంద్రానికి చెందిన మల్లేష్ రెండు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి 2001–02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోనిబావాయిపల్లికి చెందిన కుర్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని అభినవ యూత్ ఆధ్వర్యంలో బుధవారం కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.



మధు కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

రూ.14వేల ఆర్థికసాయం

మండల కేంద్రానికి చెందిన మధు పెయింటర్ పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పెయింటర్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి రూ.14వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యమంలో చాకలి రాములు, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

మడివాళ్ల మాచయ్య జయంతి ఉత్సవాలు

అమరచింత: పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని రజకుల కుల దైవం మడివాళ్ల మాచయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో పట్టణ పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని మాచయ్య ఆలయంలో ఘనంగా పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాతి పర్వదినం రోజున తమ ఆరాధ్య దైవమైన మడివాళ్ల మాచయ్య జయంతి ఉత్సవాలను తప్పకుండా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సుతారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సవరన్న, కోరి శ్రీనివాసులు, తాయి కుమార్ పాల్గొన్నారు.



మాచయ్య ఆలయం వద్ద పూజల్లో రజకులు

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పాన్‌గల్: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలపై దృష్టి సారించాలని ఎస్ఐ శ్రీనివాసులు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల ముగింపు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జమ్ములయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

కోడిపందెల స్థావరంపై పోలీసుల దాడి

కొత్తకోట రూరల్: మండలంలోని అప్పరాల శివారులో గల సుందరగిరి పరమేశ్వరస్వామి జాతర సందర్భంగా కొందరు వ్యక్తులు జాతర సమీపంలో కోడిపందెలు నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తకోట పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, 5 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. పలువురు పారిపోయారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

కొత్తకోట రూరల్: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలో జరిగే యోగి వేమన భగవాన్ జయంతి వేడుకలు, ఊరేగింపు కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి త్రైత సిద్ధాంత సేవా సమితి సభ్యులు బుధవారం ఆహ్వాన పత్రిక అందించారు. కొత్తకోటలోని రాఘవేంద్రస్వామి ఆలయ ఫంక్షన్ హాల్ వద్ద జనవరి 19న యోగి వేమన పూజా కార్యక్రమం, పద్యాలు, అవగాహన అనంతరం ఊరేగింపు నిర్వహించనున్నట్లు కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.



ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న త్రైత సిద్ధాత ప్రభోద సేవాసమితి సభ్యులు

సింగంపేటలో ఇద్దరు యువకుల ఘర్షణ

అమరచింత: మండలంలోని సింగంపేటలో బుధవారం ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవ ఇరువురి బంధువుల మధ్య ఘర్షణకు దారితీసింది. ఘర్షణలో రవి తలకు బలమైన గాయాలు కావడంతో ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివరాలు ఇలా.. సంక్రాంతి కనుమ పండుగను పురస్కరించుకుని గ్రామానికి వచ్చిన అరవింద్‌తో అదే గ్రామానికి చెందిన యువకులు గొడవకు దిగారు. దీంతో మాటమాట పెరిగి కొట్టుకున్నారు. విషయం తెలిసిన ఇరువురి బంధువులు ఒకరిపై ఒకరు రాళ్లతో దాడి చేసుకోవడంతో రవి అనే యువకుడి కంటి వద్ద బలమైన రక్త గాయమైంది. దాడి ఘటనపై అమరచింత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.



గాయపడిన రవి

సనాతన ధర్మ పరిరక్షణకే పాదయాత్ర

ఉండవెల్లి: సనాతన ధర్మం, సంస్కృతిని పరిరక్షించేందుకు వారణాసి నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసినట్లు శివకరణ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫతేపూర్ ఖరౌలి గ్రామానికి చెందిన శివకరణ్ సింగ్ కాశి నుంచి కన్యాకుమారి వరకు 2022, మార్చి 25న పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర ముగించుకొని తిరిగి కాలినడకన జాతీయ హదారిపై స్వగ్రామానికి వెళ్తుండగా మంగళవారం పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద బీజేపీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పోరాడుతున్న అన్నిరంగాల సైనికుల రక్షణకు ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, రంగస్వామి, కృష్ణ, మహేందర్, విజయ్, వెంకటేష్‌గౌడ్, ధను తదితరులు పాల్గొన్నారు.



శివకరణ్‌సింగ్‌ను సన్మానిస్తున్న నాయకులు

క్రీడలతో స్నేహభావం పెరగాలి

సాక్షి, నెట్‌వర్క్: క్రీడలతో యువతలో స్నేహభావం పెరగాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత, ఎస్ఐలు ఆనంద్, సురేష్‌గౌడు అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెడితే బంగారు భవిష్యత్ ఉంటుందని సూచించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

● జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాయిగడ్డ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాగివేణుగోపాల్ విన్నర్‌గా నిలిచిన కిషోర్ జట్టుకు, రన్నర్‌గా నిలిచిన బాలస్వామి జట్టుకు బహుమతులను అందజేశారు.

● ఆత్మకూర్ మండలంలోని గుంటిపల్లి, మూలమళ్ల, తిప్పుడంపల్లి, జూరాల, దేవరపల్లి, రేచింతల, ఆరేపల్లి, తూంపల్లి గ్రామాల్లో జరిగిన క్రీడాపోటీలో విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డులను ప్రదానం చేశారు.

● కొత్తకోట మండలంలోని సంకిరెడ్డిపల్లిలో సామాజిక కార్యకర్త, ఎన్ఆర్ఐ అమర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు అమర్‌రెడ్డి తల్లి శ్రీలతారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, బోయేజ్, మేస్త్రీ శ్రీనివాసులు, సుభాష్, నంద వెంకటేష్, గోకరయ్య, మన్యం, ముస్తఫా, బాలేమియా తదితరులు ఉన్నారు.

● ఖిల్లాఘనపురం మండలంలోని మానాజీపేట, ఖిల్లాఘనపురం గ్రౌండ్‌లో రోడ్డుమీదితండా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. మానాజీపేటలో 'హెల్పింగ్ హాండ్' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో గెలుపొందిన జట్లకు నగదు బహుమతితో పాటుగా ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో చంద్రకాంత్, సతీష్ కుమార్, సురేందర్, రాజ్‌కుమార్, అరుణ్‌గౌడ్, యువసేన, లాలు తదితరులు పాల్గొన్నారు.

● మదనాపురం మండలంలోని అజ్జకొల్లులో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి భరత్ టీం, రెండో బహుమతి సతీష్ టీం, జూనియర్ విభాగంలో శివ టీం మొదటి బహుమతి, రెండో బహుమతి చిన్న టీం సాధించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వసంత శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, నాయకులు సాయిబాబా, నరసింహులు, వాకిటి సత్యం, సీఐటీయూ అధ్యక్షుడు ఎం రాజు, మొగిలి, సీపీఎం నాయకులు వాకిటి లక్ష్మయ్య, మనివర్ధన్, చిరంజీవి, చెన్నయ్య, మాసన్న, మన్యం, వెంకట్ రాములు, విష్ణు, వెంకటేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● అమరచింత పట్టణంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. కబడ్డీలో మొదటి బహుమతిని గ్రౌండ్ టీం సాధించగా.. రెండో బహుమతిని భగత్‌సింగ్ నగర్ జట్టు గెలుచుకుంది. వాలీబాల్ పోటీలో మొదటి బహుమతిని గ్రౌండ్ టీం సాధించగా.. రెండో బహుమతి భగత్ సింగ్‌నగర్ దక్కించుకుంది. కార్యక్రమంలో అజయ్, ఆర్ఎస్.రమేష్, చంటి, రాఘవ, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● వనపర్తి మండలంలోని సవాయిగుడెం రామాలయం వద్ద క్యారం బోర్డు పోటీలు నిర్వహించారు. మొదటి విజేతగా గంధం లక్ష్మీకాంత్, గంధం ఆంజనేయులు, ద్వితీయ విజేతగా మన్నెపు రాజు, గంధం శివ గెలుపొందారు. విజేతలకు డేగ మహేశ్వర్‌రెడ్డి మొదటి బహుమతి రూ.3వేలు, రెండో బహుమతి రూ.1500 నగదు అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, రమేష్, రామకృష్ణ, వంశీరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కొత్తకోటలో వాకిటి రవికుమార్ స్మారకంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎస్ఐ ఆనంద్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాకిటి సువర్ణ, నాగరాజు, మిత్రబృందం పరమేష్, వాకిటి బాలరాజ్, డాక్టర్ దీన్‌దయాల్, వాకిటి పరశురాం, కావాలి రాఘవేంద్ర, సురేష్‌కుమార్ యాదవ్, గౌని రామిరెడ్డి, భరత్‌కుమార్, గాదం నాగరాజు, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అమరచింతలో..



సవాయిగూడెంలో..



సంకిరెడ్డిపల్లి విజేతలతో కవిత, శ్రీలతారెడ్డి



గుంటిపల్లిలో..



వనపర్తిలో..



కొత్తకోటలో..



మానాజీపేటలో మాట్లాడుతున్న ఎస్ సురేష్‌గౌడు



అజ్జకొల్లులో..